ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 4 | సంచిక: 205 | పేజీలు: 5 | వెల: రూ.3/- | ఆదివారం 1 నవంబర్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

భారత వ్యతిరేక శక్తులన్నీ ఏకమయ్యాయి

దేశంలో అస్థిరతను సృష్టించేందుకు కుట్రలు

దేశ విభజనకు కుట్ర చేస్తున్నాయి

దిమాగి నక్సల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద సర్దార్ పటేల్ కు ప్రధాని పుష్పాంజలి

న్యూఢిల్లీ, అక్టోబర్ 31 (ప్రభాత ఉదయం)

దేశాభివృద్ధిని ఎవరూ అడ్డుకోలేరని, విపక్షాల కుట్రలను ప్రజలంతా ఐక్యంగా ఎదుర్కోవాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.దేశాన్ని విచ్ఛిన్నం చేయాలనుకునే దిమాగీ





నక్సల్స్ పట్ల ప్రజలంతా అప్ర మత్తంగా ఉండాలని ప్రధాని నరేంద్రమోదీ సూచించారు. భారత వ్యతిరేక శక్తులన్నీ ఏకమై దేశంలో విభజనను ప్రోత్సహించాలని కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. సామాజిక మాధ్యమాల వేదికగా అబద్ధాలను, వదంతులను వ్యాప్తి చేస్తూ అస్థిరతను సృష్టించే పనిలో నిమగ్నమయ్యాయని మండిపడ్డారు.ఉక్కుమనిషి, మాజీ ఉ పప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ ఆయనకు ఘన నివాళి అర్పించారు. గుజరాత్‌లోని ఏక్తానగర్‌లో ఉన్న పటేల్ భారీ విగ్రహం స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద ప్రధాని పుష్పాంజలి ఘటించారు. దేశ సమగ్రతకు, భారతజాతి నిర్మాణానికి పటేల్ చేసిన సేవలను కొనియాడారు. దృఢమైన, సంపన్నమైన, సమర్థవంతమైన దేశ నిర్మాణానికి తన జీవితాన్ని అంకితం చేశారని తన సందేశంలో పేర్కొన్నారు.పటేల్‌కు నివాళులు అర్పించిన తర్వాత ఏక్తానగర్‌లో నర్మదా మాత విగ్రహం నుంచి రెప్లికా గార్డెన్ వరకు సాయుధ దళాల పరేడ్ అట్టహాసంగా జరిగింది. దాదాపు 10 వేల మంది పోలీస్, పారామిలటరీ దళాలు ఈ కార్యక్రమంలో కవాతు నిర్వహించాయి. వాయుసేన నిర్వహించిన అద్భుతమైన ఫ్లైపాస్ట్, భద్రతా బలగాల మోటార్ సైకిల్ విన్యాసాలు, డాగ్ స్క్వాడ్ ప్రదర్శనలు, మార్షల్ ఆర్ట్స్, అశ్వ, ఒంటె దళాల కవాతు చూపరులను ఆకట్టుకున్నాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన 4, 700 మంది కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భారతీయ సంస్కృతి, భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటిచెప్పాయి.



ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయం.. మంత్రి అడ్లూరి

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్31(ప్రభాత ఉదయం):

భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ధర్మపురిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ధర్మపురి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ తొలి మహిళా ప్రధానిగా ఇందిరా గాంధీ దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం విశేష కృషి చేశారని, దేశ సమగ్రత, ఐక్యతను కాపాడేందుకు ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు దేశ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాయని అన్నారు.నేడు ఇందిరా గాంధీ వర్ధంతి రోజున అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేయడం సంతోషకరమని తెలిపారు. పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పేద కుటుంబాలకు సొంతింటి ద్వారా ఆత్మగౌరవంతో కూడిన జీవనం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. ఇందిరా గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనభట్ల దినేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బాలగౌడ్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, పట్టణ అధ్యక్షుడు రాజేష్, అధికారులు, కౌన్సిలర్లు, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



హైదరాబాద్‌లో రేపు అమిత్ షా పాదయాత్ర

బందోబస్తు చర్యలను పర్యవేక్షించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రామచందర్ రావు

హైదరాబాద్, అక్టోబర్ 31 (ప్రభాత ఉదయం)

నవంబర్ 2న హైదరాబాద్‌లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నేతృత్వంలో జరగనున్న బీజేపీ 'మహా పాదయాత్ర' మార్గాన్ని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుతో కలిసి పరిశీలించినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా పాదయాత్ర జరిగే మార్గాన్ని పరిశీలించడంతో పాటు, భద్రతా ఏర్పాట్లపై పోలీసు ఉన్నతాధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పాదయాత్ర సజావుగా నిర్వహించేందుకు చేపడుతున్న భద్రతా చర్యలపై ఆరా తీశారు. పాదయాత్రను విజయవంతం చేసేందుకు ప్రజలు బిజెపి నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని వాడు కోరారు.

ఐదు రోజులపాటు వర్షాలు

హైదరాబాద్, అక్టోబర్ 31 (ప్రభాత ఉదయం)



హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంఅల్పపీడనం ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో రానున్న ఐదు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. నేటి నుంచి నవంబర్ 4వ తేదీ వరకు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో వార్నింగ్ జారీ చేసింది.వాతావరణ శాఖ నివేదిక ప్రకారం, అల్పపీడనం వాయుగుండంగా బలపడి ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదులుతోంది. దీని ప్రభావంతో ఈరోజు సాయంత్రం ఉమ్మడి వరంగల్, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలతో పాటు యాదాద్రి భువనగిరి, సిద్దిపేట జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. రేపు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు పడతాయని అంచనా వేసింది.ముఖ్యంగా నవంబర్ 2, 3 తేదీల్లో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. నవంబర్ 2న ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల్లో, నవంబర్ 3న నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు పడతాయని పేర్కొంది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉరుములు మెరుపుల సమయంలో సురక్షిత ప్రాంతాల్లో ఆశ్రయం పొందాలని అధికారులు సూచించారు.

నేడు ఇండియా కూటమి నిరసన సభ

రామ్ లీలా మైదాన్‌లో నిర్వహణ... భారీగా పోలీసు బందోబస్తు

న్యూఢిల్లీ, అక్టోబర్ 31 (ప్రభాత ఉదయం)

న్యూఢిల్లీలోని చారిత్రాత్మక రాంలీలా మైదాన్‌లో ఆదివారం నిర్వహించనున్న 'ఇండియా' కూటమి భారీ బహిరంగ సభకు ఢిల్లీ పోలీసు యంత్రాంగం అపూర్వమైన భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సభకు సుమారు 50,000 మంది వరకు జనం తరలివచ్చే అవకాశం ఉండటంతో, 4,000 మందికి పైగా పోలీసు సిబ్బందితో పాటు కేంద్రీయ సాయుధ పోలీసు బలగాల (సీఏపీఎఫ్) కంపెనీలను రంగంలోకి దించుతున్నారు. మింటో బ్రిడ్జ్ నుంచి రాంలీలా మైదాన్ వైపు సాగే ర్యాలీ మార్గంతో పాటు సభా ప్రాంగణం అంతటా ఇనుప కోటను తలపించేలా భద్రతను ఏర్పాటు చేశారు. ఢిల్లీ పోలీస్ కమిషనర్ అనురాగ్ కుమార్ స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి ఏర్పాట్లను పరిశీలించారు. ఆయనతో పాటు స్పెషల్ కమిషనర్, జాయింట్ కమిషనర్, సెంట్రల్ మరియు న్యూఢిల్లీ జిల్లాల డిప్యూటీ కమిషనర్లు (డీసీపీ) మింటో రోడ్, రాంలీలా మైదాన్ పరిసర ప్రాంతాల్లో భద్రతా చర్యలను సమగ్రంగా సమీక్షించారు. సభకు వచ్చే మార్గాలతో పాటు ప్రధాన వేదిక వద్ద శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా వివిన్న జిల్లాల నుంచి పోలీసులను విధుల్లోకి తీసుకువచ్చారు.



నవంబర్ 1 నుంచి గ్రీన్ వాటర్ ట్యాంకర్ల సేవలు ప్రారంభం

తొలివిడతలో 11 ఎస్టీపీల నుంచి 21 గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ద్వారా సరఫరా

నగరవ్యాప్తంగా సేవల విస్తరణకు ప్రత్యేక ఏర్పాట్లు

గ్రీన్ వాటర్ సరఫరాకు 100 ప్రైవేట్ ట్యాంకర్ల నమోదు

ప్రభుత్వ శాఖలు, పార్కులు, గ్రీనరీ అవసరాలకు తొలి ప్రాధాన్యం

ఎస్టీపీల వారీగా ప్రత్యేక అధికారుల నియామకం

తాగునీటి వనరులపై ఒత్తిడి తగ్గించడమే లక్ష్యం: జలమండలి ఎండీ అశోక్ రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 31(ప్రభాత ఉదయం)

హైదరాబాద్ నగరంలో నవంబర్ 1 నుంచి గ్రీన్ వాటర్ ట్యాంకర్ల సేవలు ప్రారంభం కానున్నాయి. ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని తాగేతర అవసరాలకు వినియోగించేందుకు జలమండలి ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. తొలివిడతలో నగరంలోని 10 ఎస్టీపీల నుంచి 21 గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ద్వారా సేవలను ప్రారంభించనుంది. అనంతరం అన్ని డివిజన్ల పరిధిలో ఈ సేవలను విస్తరించేందుకు చర్యలు చేపట్టింది.రాబోయే ఎల్-నినో పరిస్థితుల నేపథ్యంలో తాగునీటి వనరులపై ఒత్తిడిని తగ్గించడం, శుద్ధి చేసిన నీటి పునర్వినియోగాన్ని పెంచడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ శాఖలు, పార్కులు, గ్రీనరీ నిర్వహణకు తొలి ప్రాధాన్యం ఇస్తూ నిర్మాణ రంగం, పరిశ్రమలు, ఇతర తాగేతర అవసరాలకు గ్రీన్ వాటర్ సరఫరా చేయనున్నట్లు వెల్లడించారు.



11 ఎస్టీపీల నుంచి సేవలు ప్రారంభం:

నవంబర్ 1న అత్తాపూర్‌లో 5, అంబర్‌పేట్‌లో 3, మీరాలంలో 2, నాగోల్‌లో 2, ముల్కత్వ చెరువు వద్ద 2, కోకాపేట్‌లో 1, గోపన్‌పల్లిలో 1, లింగంకుంటలో 1, నల్లచెరువు వద్ద 2 హుస్సేన్ సాగర్ ఎస్టీపీ వద్ద 2, సరూర్ నగర్ చొప్పున మొత్తం 21 గ్రీన్ వాటర్ ట్యాంకర్ల సేవలను ప్రారంభించనున్నారు.

100 ప్రైవేట్ ట్యాంకర్ల నమోదు:

గ్రీన్ వాటర్ సరఫరా కార్యక్రమంలో భాగస్వాములయ్యేందుకు ఇప్పటివరకు సుమారు 100 ప్రైవేట్ వాటర్ ..మిగతా 2లో

ఎల్‌నినో... తాగునీటి కోసం రూ.120 కోట్లు

ప్రభుత్వం కీలక నిర్ణయం

వివరాలు వెల్లడించిన మంత్రి సీతక్క

హైదరాబాద్, అక్టోబర్ 31(ప్రభాత ఉదయం)



ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తెలంగాణ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ప్రత్యామ్నాయ తాగునీటి ఏర్పాట్ల కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేసింది. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో సింగూరు ప్రత్యామ్నాయ తాగునీటి అవసరాల కోసం రూ.120 కోట్లు కేటాయించినట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. ఇతర జిల్లాల్లో తక్షణ అవసరాల కోసం ఒక్కో జిల్లాకు రూ.కోటి చొప్పున నిధులు ఆమోదించినట్లు తెలిపారు.రాష్ట్రంలో తాగునీటి సరఫరా పరిస్థితి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై శనివారం ఉ దయం మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. నీటి ఎద్దడి ఎదురయ్యే ప్రాంతాల్లో స్థానిక నీటి వనరులను వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట బోరుబావులను అద్దెకు తీసుకోవడంతో పాటు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు రవాణా ఏర్పాట్లు చేయాలని సూచించారు.చేతిపంపులు, సింగిల్ ఫేజ్, త్రీ ఫేజ్ నీటి సరఫరా పథకాలు, బావులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. మిషన్ భగీరథ సరఫరాకు అంతరాయం ఏర్పడే గ్రామాలు, భూగర్భ జలాలు అడుగంటిన ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. నీటి పొదుపు, ఎల్‌నినో ప్రభావంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

ప్రజలకు మెరుగైన వైద్యం.. విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్31(ప్రభాత ఉదయం):

ప్రజలకు మెరుగైన వైద్య, విద్యా సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. మెట్‌పల్లి పట్టణంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం మెట్‌పల్లి, కోరుట్ల ప్రాంతాల్లో పర్యటించిన కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ముందుగా మెట్‌పల్లిలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన కలెక్టర్.. ప్రారంభోత్సవానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, వైద్య పరికరాలు, ఇతర ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి అందుబాటులోకి వచ్చిన వెంటనే ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న



సదుపాయాలు, వైద్య సిబ్బంది హాజరు, మందుల లభ్యతపై ఆరా తీశారు. వైద్యులతో సమీక్ష నిర్వహించి ప్రతి రోగికి సకాలంలో పరీక్షలు చేసి నాణ్యమైన చికిత్స అందించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. అనంతరం మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదులు, అభివృద్ధి పనులను పరిశీలించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, పనుల పురోగతిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.కోరుట్ల మండలం కల్లూరు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) సందర్శించి అదనపు తరగతి గదులు, డార్మెటరీ నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థినులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేలా పనులను వేగవంతం చేయాలని సూచించారు. కేజీబీవీ వంటగదిని తనిఖీ చేసిన కలెక్టర్ వంట నూనె ప్యాకెట్లు, ఇతర వంట సామగ్రి, నిత్యావసర వస్తువుల నాణ్యత, నిల్వ విధానాలను పరిశీలించారు. వంటగదిలో పరిశుభ్రత పాటించాలని, విద్యార్థినులకు అందించే ఆహార పదార్థాల నాణ్యత విషయంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేసి వారితో ముచ్చటించారు. చదువు, వసతులు, భోజన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ రుచికరమైన, పోషక విలువలతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని, విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో మెట్‌పల్లి ఆర్డీఓ నరసింహారావు, కోరుట్ల ఆర్డీఓ జీవాకర్ రెడ్డి, డీఈఓ రాము, వైద్యులు, వైద్య సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



దేశ సమైక్యతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్31(ప్రభాత ఉదయం):

దేశ సమైక్యత, సమగ్రతను కాపాడుతూ అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పిలుపునిచ్చారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీలో జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో పాటు సిబ్బందిచే రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ తన దూరదృష్టి, కార్యదక్షతతో దేశంలోని సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి జాతీయ సమైక్యతకు పునాది వేశారని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని, దేశ ఐక్యత, భద్రతను కాపాడటంతో పాటు అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీఆర్ఓ స్వామి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





జలసిరిలో పంట కుంటలు, ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలి

అర్హులైన వారందరికీ ఆసరా పెన్షన్లు.

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలి.

అదనపు కలెక్టర్ నర్సింగరావు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31(ప్రభాత ఉదయం):

జలసిరి కార్యక్రమంలో భాగంగా పంట కుంటలు, ఇంకుడు గుంతలు, తదితర నిర్మాణాలను పెద్ద ఎత్తున చేపట్టాలని అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు అన్నారు.శనివారం ధరూర్ మండలంలోని ఓబులోనిపల్లి, ర్యాలంపాడు గ్రామాల్లో అదనపు కలెక్టర్ పర్యటించారు. అర్హులైన లబ్ధిదారులకు అందుతున్న పెన్షన్లపై జిల్లా స్థాయి పెన్షన్ వెరిఫికేషన్ నిర్వహించారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వం పెన్షన్లు మంజూరు చేస్తుందన్నారు.అనంతరం ఆయా గ్రామాల్లో వివిజి రామ్ జి పథకం కింద చేపట్టిన పనులను పరిశీలించి పనుల పురోగతిని, నాణ్యతను సమీక్షించారు. అలాగే గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను తనిఖీ చేసి, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, భోజనం నాణ్యతను పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రభుత్వ పథకాల అమలులో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

నవంబర్ 1 నుంచి గ్రీన్ వాటర్ ట్యాంకర్ల సేవలు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి...

ట్యాంకర్లు జలమండలి వద్ద నమోదు చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. వీటి ద్వారా శుద్ధి చేసిన నీటి సరఫరాను దశలవారీగా విస్తరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ:

గ్రీన్ వాటర్ ట్యాంకర్ల నిర్వహణ కోసం ఎస్టీపీల వారీగా ప్రత్యేక అధికారులను నియమించారు. వీరు ఫిల్లింగ్ పాయింట్ల నిర్వహణ, ట్యాంకర్ల కేటాయింపు, నీటి నాణ్యత, సరఫరా కార్యకలాపాలను పర్యవేక్షించనున్నారు. గ్రీన్ వాటర్ సరఫరా చేసే ప్రతి ట్యాంకర్ తప్పనిసరిగా ఆకుపచ్చ రంగులో ఉండాలని, జలమండలి నిర్దేశించిన నమూనా ప్రకారం ప్రత్యేక బ్రాండింగ్ చేయాలని ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. ప్రతి ట్యాంకర్‌పై 'ఎస్ టి పి శుద్ధి చేసిన నీరు -- త్రాగడానికి కాదు' అనే హెచ్చరికను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు.

నీటి పొదుపునకు ప్రాధాన్యం:

తాగునీటిని తాగడానికి, గృహ అవసరాలకు మాత్రమే వినియోగించి, నిర్మాణ పనులు, పార్కుల నిర్వహణ, మొక్కల పెంపకం, ఇతర తాగేతర అవసరాలకు ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని వినియోగించాలని జలమండలి విజ్ఞప్తి చేసింది. గ్రీన్ వాటర్ ట్యాంకర్ల సేవలను సద్వినియోగం చేసుకుని నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని కోరింది.



బాలికలనుద్దేశించి మాట్లాడుతున్న న్యాయమూర్తులు


బాలికల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

బుద్వేల్, అక్టోబరు 31 (ప్రభాత ఉదయం)

బాల బాలికలపై జరిగే లైంగిక వేధింపులు, నేరాల నుంచి రక్షణ కల్పించే ఫోక్సో చట్టం పైన ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని రాజేంద్రనగర్ సీనియర్ సివిల్ జడ్జీలు సుచరిత, స్వప్న లు అన్నారు. సురక్షిత్ బచ్పన్ అభియాన్ కార్యక్రమంలో బాగంగా అతా పూర్, మైలార్దేవుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాలికలనుద్దేశించి శనివారం వారు మాట్లాడారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు ఫోక్సో చట్టం- 2012 రక్షణ కల్పిస్తుందన్నారు. బాలికలు తమ హక్కులు వ్యక్తిగత భద్రత పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎలాంటి వేదింపులు ఎదురైన భయపడకుండ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు, సమీపంలోని పోలీస్ స్టేషన్ లలో ఫిర్యాదు చేయాలన్నారు. పిల్లల రక్షణ ను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ బార్ అసోసియేషన్ కార్యదర్శి నర్సింహ్మ చారి, మైలార్దేవుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, న్యాయవాదులు బండయ్య, సుజాత, ఉపాధ్యాయులు రజియా బేగం, సాయి ప్రసాద్ రావు, శేకర్ రెడ్డి, శ్రీనివాస్ సాగర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31(ప్రభాత ఉదయం):



ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ ను శనివారం గద్వాల రూరల్ పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. ఎర్రవల్లి మండలం తిమ్మాపూర్ గ్రామానికి టిప్పర్ యజమాని కృష్ణ ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండ పెబ్బేర్ మండలం రంగాపురం నుంచి గద్వాలకు టిప్పర్ ద్వారా ఇసుకను తరలిస్తున్న క్రమంలో గద్వాల మండలం వీరాపురం స్టేజ్ వద్ద పోలీసులు పట్టుకుని ,వాహన యజమాని కృష్ణ, డ్రైవర్ చిన్న తిమ్మన్న పై కేసు నమోదు చేశారు.



కార్మికులకు సమగ్ర సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి. ఆంజనేయులు

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31(ప్రభాత ఉదయం)

హమాలీ, అసంఘటిత, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ప్రభుత్వం వెంటనే సమగ్ర సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి. ఆంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం గద్వాలలోని లారీ, హమాలీ అడ్డా వద్ద ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇచ్చి సామాజిక భద్రత, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ప్రమాద బీమా, పని ప్రదేశాల్లో వసతులు, ఉచిత వైద్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రంగన్న, ఉపాధ్యక్షులు నారాయణ, నాయకులు రాజు, రవి, వెంకట్, ధర్మన్న, ప్రభుదాసు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

గద్వాలలో ఘరానా చోరీ

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31(ప్రభాత ఉదయం)

బ్యాంకులో గోల్డ్ లోన్ తీసుకుని ఇంటికి వెళ్తున్న తండ్రీకొడుకులను లక్ష్యంగా చేసుకుని, దృష్టి మళ్లించి రూ. 1.70 లక్షల నగదును కేటుగాళ్లు చాకచక్యంగా అపహరించిన సంఘటన శనివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో కలకలం రేపింది. బాధితుల వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన రాముడు, ఆయన కుమారుడు వెంకటేష్‌లు శనివారం ఉదయం గాంధీ చౌక్‌లోని యూనియన్ బ్యాంక్‌లో గోల్డ్ లోన్ పొంది, రూ. 1.70 లక్షల నగదును డ్రా చేశారు. అనంతరం నగదును బైక్‌పై పెట్టుకుని కొత్త బస్టాండ్ వద్దకు వచ్చారు. అక్కడ కుమారుడు వెంకటేష్ కరెంట్ వైర్ కొనుగోలు చేయడానికి వెళ్లగా, రాముడు బైక్ వద్దే ఉన్నాడు.ఇదే అదనుగా భావించిన గుర్తుతెలియని నిందితులు రాముడి వద్దకు వచ్చి "ఇక్కడ కళ్యాణ మండపం ఎక్కడుంది?" అని అడుగుతూ ఆయనను మాటల్లో దించారు.రాముడు వారికి దారి చెప్తుండగా, క్షణాల్లో బైక్‌పై ఉన్న రూ. 1.70 లక్షల నగదు ఉన్న కవర్‌ను ఎత్తుకెళ్లారు. వెంకటేష్ తిరిగి వచ్చి చూసేసరికి నగదుకనిపించకపోవడంతో బాధితులు ఆందోళనకు గురై పోలీసులను ఆశ్రయించారు. నిందితులు బ్యాంకు నుంచే తమను బైక్‌పై వెంబడించి ఈ చోరీకి పాల్పడ్డారని బాధితులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.



సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి వేడుకలు

జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా ఐక్యతా ప్రతిజ్ఞ

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31(ప్రభాత ఉదయం)

దేశ సమగ్రత, ఐక్యత, సమైక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, జాతీయ ఐక్యతా స్ఫూర్తిని పెంపొందిస్తూ దేశ సమగ్రతను పరిరక్షించేందుకు నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో భారత ఉక్కుమనిషి, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి ఉప ప్రధానమంత్రి, తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పాల్గొని సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యత, సమగ్రతకు ప్రతీకగా నిలిచారని, స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని 500కు పైగా సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి, జాతీయ సమైక్యతను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. దేశాన్ని ఐక్యంగా, బలంగా తీర్చిదిద్దడంలో ఆయన చూపిన నాయకత్వం, దూరదృష్టి, దేశభక్తి చిరస్మరణీయమని అన్నారు.దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పోషించిన కీలక పాత్రను, స్వాతంత్ర్యం అనంతరం దేశ సమైక్యత కోసం చేసిన విశేష కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఆయన ఆశయాలు, ఆదర్శాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, దేశ ఐక్యత, సమగ్రత, భద్రతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందిస్తూ, దేశ అభివృద్ధి, జాతీయ సమైక్యతకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్, అధికారులు, ఉద్యోగులు, సిబ్బందిచే "దేశ ఐక్యత, సమగ్రత, భద్రతను కాపాడేందుకు అంకితభావంతో పనిచేస్తామని, ప్రజల మధ్య సోదరభావం, సామరస్యం, ఐక్యతను పెంపొందించేందుకు కృషి చేస్తామని" జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ లోని వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పదవి విరమణ చేసిన జి ఆర్ కె కుమార్ దంపతులను సన్మానిస్తున్న బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు

పదవి విరమణ చేసిన బ్యాంక్ ఆఫ్ ఇండియా


ఖైరతాబాద్ బ్రాంచ్ సీనియర్ మేనేజర్ జి ఆర్ కె కుమార్

ఖైరతాబాద్, అక్టోబర్ 31(ప్రభాత ఉదయం)

బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖైరతాబాద్ బ్రాంచ్ సీనియర్ మేనేజర్ కుమార్ పదవీ విరమణ చేశారు. శనివారం పదవి విరమణ చేసిన సీనియర్ మేనేజర్ జి ఆర్ కే కుమార్ దంపతులను బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖైరతాబాద్ బ్రాంచ్ అధికారులు ఘనంగా శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జి ఆర్ కె కుమార్ విధి నిర్వహణలో చేసిన సేవలను కొనియాడారు. జి ఆర్ కె కుమార్ ను సన్మానించిన వారిలో బ్రాంచ్ ఏజీఎం రోజా రమణి, చీఫ్ మేనేజర్ శ్రీహరి రావు, బ్రాంచ్ అధికారులు రాయప్ప, బ్యాంకు అధికారుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లలో ఘనంగా దేశ మాజీ ఉప ప్రధాని

సర్దార్ వల్లభాయి పటేల్ 151వ జయంతి వేడుకలు



రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో సర్దార్ వల్లభాయి పటేల్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న బిజేపీ నాయకులు వై శ్రీధర్, తదితరులు



బృందావన్ కాలనీ లో సర్దార్ వల్లభాయి పటేల్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి



మైలార్ దేవుపల్లి లో సర్దార్ వల్లభాయి పటేల్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న సూరెడ్డి వినయ్ రెడ్డి తదితరులు

బుద్వేల్, అక్టోబరు 31 (ప్రభాత ఉదయం) :

స్వతంత్ర భారతదేశాన్ని ఐక్యంగా తీర్చిదిద్దిన రూపశిల్పి, 562 సంస్థానాల విలీనంలో కీలక పాత్ర పోషించిన రాజకీయ దురంధరుడు, స్వతంత్ర భారత తొలి ఉప ప్రధాని, హోంమంత్రి భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి వేడుకలను శనివారం రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని పలు డివిజన్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాలకు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ ఐక్యతకు, సమగ్రతకు ప్రతీక అని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని అనేక సంస్థానాలను ఏకం చేసి అఖండ భారతదేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహనీయుడు పటేల్ అని కొనియాడారు. ఆయన ధైర్యం, దేశభక్తి, దృఢ సంకల్పం, నాయకత్వ లక్షణాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.



హైదర్ గూడ చౌరస్తాలో సర్దార్ వల్లభాయి పటేల్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న బిజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, తదితరులు



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపధ్యంలో డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరు నవంబరు 6 లోపు తమ పేరు ను పట్టభద్రుల ఓటరు జాబితా లో నమోదు చేసుకోవాలని కోరుతు శనివారం రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల ఆవరణలో విద్యార్థి నాయకుడు నాగులపల్లి సంగారెడ్డి అవగాహన కల్పించారు. ఓటు విలువ ఎంతో విలువైనదని. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు నమోదు చేసుకుని తమ ఓటు ను వినియోగించుకోవాలన్నారు.

బుద్వేల్, ప్రభాత ఉదయం



విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో బాగంగా ఉద్యోగుల చెత ప్రతిజ్ఞ చేయిస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య

సుపరిపాలన అందించడంలో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలి

వీసీ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య

బుద్వేల్, అక్టోబరు 31 (ప్రభాత ఉదయం)

రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో శనివారం విజిలెన్స్ అవేర్ నెస్ వీక్ -2026 ని నిర్వహించారు. మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయి పటేల్ జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో ఉద్యోగుల చేత సమగ్రతా ప్రతిజ్ఞ చేయించారు. వర్శిటీ లో పారదర్శకమైన పరిపాలన అందిస్తామని సూచించారు.

వ్యవసాయ వర్శిటీ లో బీఎస్సీ (ఆనర్స్) డిగ్రీ కోర్సులకు ఈ నెల 2వ తేదీ నుంచి కౌన్సిలింగ్

బుద్వేల్, అక్టోబరు 31 (ప్రభాత ఉదయం)

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ కళాశాలలో బీఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్ కోర్సులో వివిధ కేటగరి లలో మిగిలిపోయిన సీట్లకి వచ్చే వారం కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్ ఓ ప్రకటన లో తెలిపారు. నవంబరు 2వ తేదీ సోమవారం ఎన్సీసీ, స్పోర్ట్స్ కోటా కౌన్సిలింగ్ ఉంటుందన్నారు. నవంబరు 3వ తేదీన మంగళవారం తుది మాప్ ఆఫ్ రౌండ్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. నవంబరు 4వ తేదీ బుధవారం ఎన్ఆర్ఎ/ ఎన్ఆర్ఐ ప్రాయోజిత కోటా సీట్లకు, నవంబరు 5వ తేదీ గురువారం అగ్రి సెట్, అగ్రి ఇంజనీరింగ్ సెట్ అభ్యర్థులకు కౌన్సిలింగ్ ఉంటు లో చూడవలసిందిగా రిజిస్ట్రార్ సూచించారు . పూర్తి వివరాలకు విశ్వవిద్యాలయం వెబ్ సైట్ జొఎఇ.జూయ్ఫుబ.వఎబ.అఅ లో చూడవచ్చన్నారు.



సదస్సులో పాల్గొన్న శాస్త్రవేత్తలు

పర్యావరణ మార్పులను ధీటుగా తట్టుకునే పద్ధతులపై

సంయుక్త కార్యచరణ అవసరం

ఉద్యాన వర్సిటీ వీసీ డాక్టర్ దండ రాజిరెడ్డి

బుద్వేల్, అక్టోబరు 31 (ప్రభాత ఉదయం):



మాట్లాడుతున్న డాక్టర్ దండ రాజి రెడ్డి

పర్యావరణ మార్పులను ధీటుగా తట్టుకునే పద్ధతులపై వాతావరణ, భూ విజ్ఞాన, వ్యవసాయ, ఉద్యాన అనుబంధ సంస్థలు కలసి సంయుక్త కార్యచరణ రూపొం దించడంతో పాటు విస్తృత పరిశోధనలు చేపట్టాలని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి అన్నారు. వర్శిటీ లో క్లైమట్ ఇంటలిజెన్స్ రెవల్యూషన్, అగ్రి బిజినెస్ మాడలింగ్పై జరుగుతున్న 'జాతీయ స్థాయి సదస్సులో శనివారం ఆయన పాల్గొని ప్రసంగించారు. యూజీ, పీజీ స్థాయిలో క్లైమట్ చేంజ్ రెవల్యూషన్ అండ్ అగ్రి బిజినెస్ పై ప్రత్యేక ఖచ్చిత కోర్సు పెట్టాలన్నారు. పంటలపై ఎన్సీనో ప్రభావాన్ని ఖచ్చిత శాస్త్రీయ ఆధారాలతో డాక్యుమెంట్ చేయాలన్నారు. సంస్థలు, ప్రభుత్వాలు క్లైమట్ ఇంటలిజెన్స్ అధ్యయనం కోసం ప్రత్యేక నిధులు, కమిటీ లు ఏర్పాటు చేయాలని డాక్టర్ దండ రాజిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ అధికారులు డాక్టర్ ఎ భగవాన్, డాక్టర్ జే చీనా, డి లక్ష్మీనారాయణ, యన్ శ్రీనివాసన్, డి అనిత కుమారి, సునందిని, డాక్టర్ శేష కుమార్ గోరోజి లతో పాటు వివిధ సంస్థల నుంచి పెద్ద సంఖ్యలో నిపుణులు పాల్గొన్నారు.



బాబుల్ రెడ్డి నగర్ బస్తీ వీధుల్లో చెత్త చెదారాన్ని చూపుతున్న కాటేదాన్ డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్

కాటేదాన్ డివిజన్‌లో పడకేసిన పారిశుధ్యం

బాబుల్ రెడ్డి నగర్ లో బీ ఆర్ ఎస్ కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్ వెంకటేష్

బుద్వేల్, అక్టోబరు 31 (ప్రభాత ఉదయం) :

కాటేదాన్ డివిజన్ పరిధిలోని వివిధ బస్తీలలో పారిశుధ్యం పడకేసిందని, ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని కాటేదాన్ డివిజన్ బీ ఆర్ ఎస్ అధ్యక్షులు , మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్ వాపోయారు . శనివారం ఆయన డివిజన్‌లోని పలు బస్తీలు, కాలనీలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పర్యటించారు. స్థానిక సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డివిజన్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ పూర్తిగా విఫలమైందన్నారు. ప్రధాన రహదారులు, బస్టాప్‌లు, చెత్త డబ్బాల వద్ద డంపింగ్ యార్డ్‌ను తలపించేలా చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోందని మండిపడ్డారు. డ్రైనేజీలను క్రమం తప్పకుండా శుభ్రం చేయకపోవడంతో మురుగునీరు రోడ్లపైకే ప్రవహిస్తూ స్థానికులకు, బాటసారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందన్నారు.కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ మ్యాన్ హోళ్లపై కప్పులు (స్లాబ్‌లు) లేకపోవడంతో చిన్న పిల్లలు, పాదచారులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు. ఈ విషయంపై జలమండలి అధికారులను ప్రశ్నించగా... సామాగ్రి (మెటీరియల్) వచ్చాక మాత్రమే రిపేర్లు చేస్తాం అని బాధ్యతారాహిత్యంగా సమాధానం ఇస్తున్నారని ఎస్. వెంకటేష్ వాపోయారు. డివిజన్‌లో ఇన్ని సమస్యలు తాండవిస్తున్నా స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు కంటిముందే కనిపిస్తున్నా పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బస్తీలలో వర్షాకాలం, సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నందున సంబంధిత జిహెచ్ఎంసి , జలమండలి అధికారులు తక్షణమే స్పందించి, పారిశుధ్య పనులను వేగవంతం చేయాలని ఎవఖిఅ చేశారు. తెరిచి ఉన్న డ్రైనేజీలపై వెంటనే మూతలు ఏర్పాటు చేయాలని, చెత్తను ఎప్పటికప్పుడు తరలించాలని స్పష్టం చేశారు. నిర్లక్ష్యం వీడి సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే స్థానిక ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి జగదీష్ , వెంకటరమణ అనిల్ , సునీల్ , రామస్వామి , రిషి , సుగుణమ్మ , కూరగాయల తిరుపతమ్మ రజియా , సురేష్ , రాజు రెడ్డి , శ్రీను , జైపాల్ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రక్షణ సేన రంగారెడ్డి జిల్లా ముస్లిం మైనారిటీ వింగ్ అధ్యక్షురాలిగా రషియా బేగం నియామకం

బుద్వేల్ , అక్టోబరు 31 (ప్రభాత ఉదయం) :



తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తో రషియా బేగం

తెలంగాణ రక్షణ సేన (టి ఆర్ ఎస్) రంగారెడ్డి జిల్లా ముస్లిం మైనారిటీ వింగ్ అధ్యక్షురాలిగా మొగల్స్ కాలనీ కి చెందిన రషియా బేగం ను నియమించారు. ఈ మేరకు టీ ఆర్ ఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆమెకు నియామక పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా రషియా బేగం మాట్లాడుతూ, నాకు ఈ గొప్ప అవకాశాన్ని కల్పించిన పార్టీ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ చేస్తున్నా నన్నారు. ఈ పదవి నాకు కేవలం ఒక హోదా మాత్రమే కాదని, ఇది ప్రజలకు సేవ చేసే గొప్ప బాధ్యత అన్నారు. పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి క్రమశిక్షణతో, నిజాయితీతో, అంకితభావంతో నిరంతరం కృషి చేస్తానన్నారు. పార్టీ అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని తెలిపారు. విద్యారంగంలో పనిచేస్తున్న తాను బోధనను నా జీవిత ఆశయంగా భావిస్తున్నానని, విద్య ద్వారానే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమని నమ్ముతున్నానన్నారు . ముస్లిం మైనారిటీలు, వెనుకబడిన వర్గాలు, మహిళలు, యువతకు విద్య, ఉపాధి, సామాజిక అవకాశాలు అందేలా నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రజలకు అందుబాటులో ఉండే నిజమైన ప్రజాసేవకురాలిగా పనిచేస్తానన్నారు. మైనారిటీ సమాజంలోని వెనుకబడిన కుటుంబాల అభ్యున్నతి, మహిళల సాధికారత, విద్యార్థుల భవిష్యత్తు, యువతకు మెరుగైన అవకాశాల కల్పన కోసం కృషి చేయడం నా ప్రధాన లక్ష్యం అని గుర్తు చేశారు. ఈ బాధ్యతను నాకు ఇచ్చిన పార్టీకి, నాయకత్వానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. అందరి సహకారంతో ఐక్యత, అభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతానని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన కల్వకుంట్ల కవిత కు మరోసారి హృదయపూర్వక ధన్య వాదాలు తెలుపుతున్నారు.



సాయి బాబా నగర్ చౌరస్తాలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మాజీ ప్రధానమంత్రి

ఇందిరా గాంధీకి నివాళులు

బుద్వేల్, అక్టోబరు 31 (ప్రభాత ఉదయం)

మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని కాటేదాన్ డివిజన్ సాయిబాబానగర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇందిరా గాంధీ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఇందిరా గాంధీ హయాంలో పేదలకు భూములు పంపిణీ చేస్తే ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ఆ భూములను లాగేసుకుంటున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు సామ శ్రీనివాస్ గుప్తా, టి ప్రేంగౌడ్, ఎస్ జైపాల్, బి గట్టయ్య, ఎల్లప్ప శరణమ్మ, పుష్పమ్మ, సునీత, లావణ్య, మణెమ్మ, అశ్విని, అన్నపూర్ణ లు పాల్గొన్నారు.

మొయినాబాద్ కేజీ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి

ఆదిరాల మోక్ష చరణ్ మృతితో ఉప్పర్‌పల్లిలో విషాధ చాయలు

బుద్వేల్, అక్టోబరు 31 (ప్రభాత ఉదయం)



కరెంటు షాక్ తో మృతి చెందిన ఆదిరాల మోక్ష చరణ్



మోక్ష చరణ్, యశ్వంత్ లు



ఉప్పర్‌పల్లిలో జరిగిన మోక్ష చరణ్ అంతిమ యాత్రలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

అడవి జంతువులు రాకుండ పొలానికి ఏర్పాటు చేసిన విద్యుత్ తీగెల కరెంటు షాక్ తగిలి మొయినాబాద్ కేజీ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల లో సివిల్ ఇంజనీరింగ్ తృతీయ సంవత్సరం చదువుతున్న ఉప్పర్ పల్లి నివాసి ఆదిరాల మోక్ష చరణ్ (20) మృతి చెందడంతో స్థానికంగా విషాద చాయలు అలుముకున్నాయి. తండ్రి సంజీవ రావు చిన్ననాడే మరణించడంతో అన్ని తానై చూసుకుంటున్న తల్లి ఝాన్సీ అలియాస్ దీపిక కన్నీరు మున్నీరైంది. బాగా చదువుకుని తమ కుటుంబానికి అండగా ఉంటాడనుకున్న చేతికొచ్చిన కొడుకు కరెంటు షాక్ కు గురై మరణించడంతో ఆమె తల్లడిల్లిపోయింది. కాలేజీ కి వెళ్లిన కొడుకు శవమై రావడం తో ఆమె రోదన ను ఎవరు ఆపలేకపోయారు.

ఆదిరాల మోక్ష చరణ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ :


ఉప్పర్ పల్లి కి చెందిన ఆదిరాల మోక్ష చరణ్ మొయినాబాద్ కేజీ రెడ్డి కళాశాల సమీపంలో పంట పొలాలకు పెట్టిన కరెంటు తీగెల షాక్ తగిలి మరణించిన విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఉప్పర్ పల్లి కి వచ్చి మోక్ష చరణ్ మృతదేహానికి నివాళులర్పించారు. మోక్ష చరణ్ తల్లిని ఓదార్చారు. చిన్న వయస్సులోనే ఆదిరాల మోక్ష చరణ్ మరణించడంతో స్థానికులు పెద్ద ఎత్తున అంత్యక్రియలకు హాజరైనారు. కేజీ రెడ్డి ఇంజనీరింగ్. కళాశాల విద్యార్థులు సైతం పెద్ద సంఖ్యలో అంతిమ యాత్ర లో పాల్గొన్నారు.

కరెంటు షాక్ తో మరణించిన ఇద్దరు విద్యార్థులు ప్రాణ స్నేహితులు : స్థానికులు

మొయినాబాద్ లో కరెంటు షాక్ తో మరణించిన కేజీ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులిద్దరు మోక్ష చరణ్, యశ్వంత్ లు ప్రాణ స్నేహితులని స్థానికులు తెలిపారు. బీఈ సివిల్ మూడవ సంవత్సరం చదువుతున్న ఇద్దరు చాలా స్నేహంగా ఉండేవారని గుర్తు చేశారు. మోక్ష చరణ్ నివాసంలో ఏ శుభ కార్యం జరిగిన యశ్వంత్ వచ్చేవాడని గుర్తు చేసుకున్నారు. కాకినాడ కు చెందిన యశ్వంత్ కుటుంబం బల్కంపేట లో ఉంటుందన్నారు.

ఈ వ్యక్తి ఎవరో.....

బుద్వేల్, అక్టోబరు 31 (ప్రభాత ఉదయం) :



ఆరాంఘర్ నుంచి మెహిదీపట్నం వెళ్లే మార్గంలో పిల్లర్ నెం బర్ 272 శివరాంపల్లి వద్ద 35 సంవత్సరాల వయస్సున్న గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని రాజేం ద్రనగర్ పోలీసులు శుక్రవారం సాయంత్రం స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ రాజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... జీన్స్ పాయింట్, నల్లని చారల టీ షర్ట్ ధరించి ఉన్న గుర్తు తెలియని వ్యక్తి మరణించి పడి ఉండటం చూసిన స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చూరీకి తరలించామని, అతనికి సంబందించిన వారు ఎవరైన ఉంటే రాజేం ద్రనగర్ పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలన్నారు.

ఓట్ బచావో-దేశ్ కీ బచావో కార్యక్రమానికి

కూకట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు ఢిల్లీ పయనం

సాధు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీకి బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు



కూకట్‌పల్లి, అక్టోబర్ 31 (ప్రభాత ఉదయం)

నవంబర్ 1వ తేదీన దేశ రాజధాని న్యూఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'ఓట్ బచావో -- దేశ్ కీ బచావో' కార్యక్రమంలో పాల్గొనేందుకు కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భారీ సంఖ్యలో ఢిల్లీకి బయలుదేరారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి తరలివెళ్లారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కుల సంరక్షణ, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, రాజ్యాంగ విలువల పరిరక్షణ లక్ష్యంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేయనున్నారు. ఈ ఢిల్లీ పర్యటనలో పాల్గొన్న వారిలో ఏ బ్లాక్ అధ్యక్షులు డాక్టర్ పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మి, కూకట్‌పల్లి మాజీ పార్షి అధ్యక్షులు ఎస్. సతీష్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన సంజీవరావు, కార్పొరేటర్ అభ్యర్థులుగా పోటీ చేసిన విఠల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎం.డి. మోయెజ్, మాజీ ఏఎంసీ చైర్మన్ పుష్ప రెడ్డి, కొండల్ రెడ్డి, రాచమల్ల శేఖర్ గౌడ్, క్రిస్టియన్ మైనారిటీ నాయకులు మేకల మైఖేల్, అబ్దుల్ బాకీ, రాజశేఖర్ రెడ్డి, మాజీ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్‌పుత్, ప్రవీణ్, సుంకన్న, అశోక్ ముదిరాజ్, గోవింద్ గౌడ్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, ప్రజల ఓటు హక్కుకు భద్రత కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు ఐక్యంగా ముందుకు సాగుతామని వారు పేర్కొన్నారు.



గుల్షన్ నగర్ లో డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న జలమండలి అధికారుల తోపాటు అంజనేయులు సాగర్..

రెండేళ్ల డ్రైనేజీ కష్టాలకు మోక్షం!

గుల్షన్ నగర్ బస్తీలో నూతన పైప్‌లైన్ పనులు ప్రారంభం

ప్రజల ఇబ్బందులకు పరిష్కారం చూపేందుకు ముందుకొచ్చిన అధికారులు..
పనులను పర్యవేక్షించిన ఆంజనేయులు సాగర్

శేరిలింగంపల్లి: అక్టోబర్ 31, (ప్రభాత ఉదయం)

గత రెండేళ్లుగా డ్రైనేజీ సమస్యతో సతమతమవుతున్న గుల్షన్ నగర్ బస్తీ వాసులకు ఎట్టకేలకు ఊరట లభించనుంది. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలనే ఉద్దేశంతో పలుమార్లు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో స్పందించిన జలమండలి అధికారులు నూతన డ్రైనేజీ పైప్‌లైన్ ఏర్పాటు పనులను ప్రారంభించారు. దీంతో దీర్ఘకాలంగా కొనసాగుతున్న సమస్యకు పరిష్కారం లభిస్తుందనే ఆశాభావం స్థానికుల్లో వ్యక్తమవుతోంది.గుల్షన్ నగర్ బస్తీలో చేపట్టిన నూతన డ్రైనేజీ పైప్‌లైన్ పనులను అంజయ్య నగర్ డివిజన్ నాయకుడు ఆంజనేయులు సాగర్, జలమండలి ఉప ప్రధాన మేనేజర్ నరేందర్ రెడ్డితో కలిసి దగ్గరుండి పర్యవేక్షించారు. రెండేళ్లుగా డ్రైనేజీ సమస్య కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా ప్రాధాన్యతనిచ్చారు.ప్రజల సమస్యను గుర్తించి నూతన డ్రైనేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభించిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి, జలమండలి ఉప ప్రధాన మేనేజర్ నరేందర్ రెడ్డికి, మేనేజర్ విక్రమ్ రెడ్డికి ఆంజనేయులు సాగర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు స్పందించి చర్యలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్ రెడ్డి, రోహిత్ సాగర్‌తో పాటు పలువురు నాయకులు, గుల్షన్ నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.



పీఎం శ్రీ పాఠశాలలో 'పోక్సో యాక్ట్'పై అవగాహన సదస్సు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31(ప్రభాత ఉదయం):

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం గద్వాలలోని పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో "సురక్షిత్ బచ్పన్ అభియాన్ – మేరా బచ్పన్ మేర అధికార్" పోగ్రామ్ ద్వారా విద్యార్థులకు చట్టాల రక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పెషల్ సెషన్స్ జడ్జి వి. శ్రీనివాసులు, సెక్రెటరీ జి. నిష్కాపాత్రుడు పాల్గొని మాట్లాడారు. బాలల హక్కుల పరిరక్షణ, ఉచిత న్యాయ సహాయం, పోక్సో చట్టం–2012 మరియు సోషల్ మీడియా వాడకంలో సైబర్ జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం డిఈఓ విజయలక్ష్మి, జిల్లా సంక్షేమాధికారి సునంద మాట్లాడుతూ బాలల భవిష్యత్తుకు సమాజమంతా బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో హెచ్ఎం బండి విష్ణు, సీడిపిఓ నరసింహులు, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ యువతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నీలహళ్లిలో 'ఖేత్ బచావో'

అవగాహన సదస్సు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31(ప్రభాత ఉదయం):

ధరూర్ మండలంలోని నీలహళ్లి గ్రామంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ పి. అర్చన ఆధ్వర్యంలో 'ఖేత్ బచావో' అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వరి కోతల అనంతరం లభ్యమయ్యే తేమను ఉపయోగించి మినుము, ఉలవ వంటి ఆరుతడి, పప్పుధాన్య పంటలను సాగు చేయాలని సూచించారు. యాసంగిలో వరి, మొక్కజొన్నలకు నీటి లభ్యత తక్కువగా ఉన్నందున 'క్రాప్ హాలిడే' పాటిస్తూ ఆరుతడి పంటల వైపు మళ్లాలని కోరారు.ఆత్మా ప్రతినిధి రంగారెడ్డి, బయోచార్ తయారీ, పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యతను వివరించగా.. ఎఇఓ వెంకట్రాములు బోర్‌వెల్ రీఛార్జ్, నీటి కుంటల ద్వారా భూగర్భ జలాల పెంపుపై అవగాహన కల్పించారు.



ధరూరు, కేటీదొడ్డిలో

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశాలు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31(ప్రభాత ఉదయం):

మహబూబ్‌నగర్ – రంగారెడ్డి – హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో శనివారం ధరూరు మరియు కేటీ దొడ్డి మండల కేంద్రాల్లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు పద్మా వెంకటేష్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టభద్రుల ఎమ్మెల్సీ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ అంజనేయులు గౌడ్, గద్వాల నియోజకవర్గ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు హాజరయ్యారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేయాలని, గ్రాడ్యుయేట్లందరినీ ఓటర్లుగా నమోదు చేయించే ప్రక్రియపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి.రాఘవేంద్ర రెడ్డి,ప్రతాప్,శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీకాంత్ రెడ్డి,వెంకటేష్ నాయుడు,చక్రీధర్ రెడ్డి,రాజారెడ్డి,బీచుపల్లి,మోనేష్ మరోజు,సి.కె.రంగన్న, జాంపల్లి భరత్ సింహారెడ్డి,శేఖర్ నాయుడు, గాజుల కృష్ణారెడ్డి,శ్రీరాములు,లక్ష్మారెడ్డి,డ్యాం శీను,ముని మౌర్య,మునిరెడ్డి,వీరేష్ గౌడ్, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పట్టబద్రులు మరియు తదితరులు పాల్గొన్నారు..



భక్తుల నుంచి పాత దేవుళ్ల చిత్రాల సేకరణ


సీఎంసీ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం

కూకట్ పల్లి, అక్టోబర్ 31 (ప్రభాత ఉదయం)

ఇళ్లలో నిత్యం పూజలు అందుకునే దేవతామూర్తుల చిత్రాలు పాతబడినా, పగిలిపోయినా వాటిని గౌరవప్రదంగా తొలగించాల్సిన అవసరం ఉంది. అయితే కొందరు భక్తులు అవగాహన లేక వాటిని ఆలయాల పరిసరాల్లో, రోడ్లపై, చెట్ల కింద, బహిరంగ ప్రదేశాల్లో పడేస్తుండటంతో ఆయా ప్రాంతాల్లో అపరిశుభ్రత ఏర్పడుతోంది. ఈ సమస్యకు పరిష్కారం చూపడంతో పాటు దేవతామూర్తుల చిత్రాలకు తగిన గౌరవం కల్పించాలనే ఉద్దేశంతో సీఎంసీ ఆధ్వర్యంలో పాత దేవుళ్ల చిత్రాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డినగర్‌లో ఉన్న శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయం వద్ద ప్రత్యేక సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీలోని స్థానికులు తమ ఇళ్లలో పూజలకు ఉపయోగించిన పాతబడిన, పగిలిపోయిన దేవతామూర్తుల చిత్రాలను స్వచ్ఛందంగా అందజేశారు.

దేవతామూర్తుల చిత్రాలను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా, వాటిని గౌరవప్రదంగా సేకరించి తగిన విధంగా నిర్వహించేందుకు సీఎంసీ చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బస్తీ అధ్యక్షుడు చంద్రారెడ్డి కార్యక్రమాన్ని నిర్వహించిన సీఎంసీ అధికారులు, సిబ్బందిని అభినందించారు. ప్రజల్లో మంచి అవగాహన కల్పిస్తూ ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని ప్రాంతాల్లోనూ కొనసాగించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీఎంసీ సిబ్బంది చైతన్య, రాములు తదితరులు పాల్గొన్నారు. దేవతామూర్తుల చిత్రాలకు గౌరవం కల్పించడంతో పాటు పరిసరాల పరిశుభ్రతను కాపాడే ఈ కార్యక్రమంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటించాలి

సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ-2 శేషాద్రిని రెడ్డి (ఐపీఎస్)

కూకట్ పల్లి, అక్టోబర్ 31 (ప్రభాత ఉదయం)

సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ–2 శేషాద్రిని రెడ్డి, ఐపీఎస్, వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, నిర్వహణ, స్టేషన్ రికార్డులు, అధికారుల పనితీరు, ట్రాఫిక్ విధుల అమలు, సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. విధుల నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావం పాటించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ట్రాఫిక్ నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు పలు సూచనలు చేస్తూ తగిన ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ ఉల్లంఘనల నియంత్రణ, రహదారులపై సాఫీగా వాహనాల రాకపోకలు జరిగేలా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏడీసీపీ ట్రాఫిక్–2 వీరన్న, కూకట్‌పల్లి ట్రాఫిక్ ఏసీపీ గిరిప్రసాద్, కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ తిమ్మప్పతో పాటు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఓట్ల తొలగింపు పేరుతో

కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31(ప్రభాత ఉదయం):

కేంద్ర ప్రభుత్వం మరియు కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ పార్టీ నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు తీవ్రంగా విమర్శించారు. శనివారం గద్వాల పట్టణంలోని డి.కె. బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఓటర్ల జాబితా సవరణ అనేది ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో చట్టబద్ధంగా, అత్యంత పారదర్శకంగా జరుగుతుందని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే దీని ప్రధాన ఉద్దేశమని తెలిపారు. తుది ఓటర్ల జాబితా ఇంకా విడుదల కాకముందే ఓట్లు తొలగించారంటూ ఆరోపణలు చేయడం కేవలం రాజకీయ లబ్ధి కోసమేనని ధ్వజమెత్తారు.ఓటర్ల నమోదు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా సహకరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు, రాష్ట్ర మహిళ మోర్చా అధికార ప్రతినిధి అక్కల రమాదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రావ్,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ నరసింహ,మైనారిటీ మోర్చా అధ్యక్షుడు మాలిమ్ ఇసాక్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్,మండల అధ్యక్షుడు శ్రీనివాసులు,కౌన్సిలర్ చంద్రశేఖర్ తదితరులు హాజరయ్యారు.

దేశ ఐక్యతకు పటేల్ స్ఫూర్తి.. ప్రజాసేవకు ఇందిరాగాంధీ ఆదర్శం!

ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి, వర్ధంతి కార్యక్రమాలు

దివ్యాంగ విద్యార్థులకు విద్యాసామగ్రి, పండ్లు పంపిణీ

శేరిలింగంపల్లి : అక్టోబర్ 31, (ప్రభాత ఉదయం)



పదవి విరమణ చేసిన ఉద్యోగులను సన్మానిస్తున్న సీపీ..

దేశ సమగ్రత, ఐక్యత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ అందించిన సేవలు చిరస్మరణీయమని, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఇందిరాగాంధీ చేసిన కృషి ఆదర్శప్రాయమని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ పేర్కొన్నారు. భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి జాతీయ ఐక్యతా దినోత్సవం. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని చందానగర్‌లోని డఫ్ అండ్ డమ్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వారిద్దరికీ పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పండ్లును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామస్వామి యాదవ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, న్యాయవాదిగా, ప్రజా నాయకుడిగా సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి విశేష సేవలందించారని కొనియాడారు. స్వాతంత్ర్యం అనంతరం 500కు పైగా సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. హైదరాబాద్, జునాగఢ్ సంస్థానాల విలీనంలోనూ ఆయన పాత్ర చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ తొలి ఉప ప్రధానిగా, కేంద్ర హోంమంత్రిగా సేవలందించిన పటేల్ జాతీయ సమైక్యతకు ప్రతీకగా నిలిచారని చెప్పారు. ఆయన జన్మదినాన్ని జాతీయ ఐక్యతా దినోత్సవంగా నిర్వహించడం సముచితమన్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశ తొలి మహిళా ప్రధానిగా చరిత్ర సృష్టించారని, బ్యాంకుల జాతీయీకరణ రాజభరణాల రద్దు వంటి కీలక నిర్ణయాలతో దేశ రాజకీయ, ఆర్థిక రంగాలపై చెరగని ముద్ర వేశారని రామస్వామి యాదవ్ పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం 'గరీబీ హటావో' నినాదంతో కార్యక్రమాలు చేపట్టారని దేశ రక్షణ సామర్థ్యాన్ని బలోపేతం చేయడంలోనూ కీలక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తుచేశారు. బంగ్లాదేశ్ ఆవిర్భావానికి దారితీసిన పరిణామాల్లో ఆమె నాయకత్వం ముఖ్య పాత్ర పోషించిందన్నారు. ఇందిరాగాంధీ ధైర్యసాహసాలు, నాయకత్వ పటిమ యువతకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. పటేల్, ఇందిరాగాంధీల జీవితాలను ఆదర్శంగా తీసుకుని యువత దేశ ఐక్యత సమగ్రతను కాపాడేందుకు కృషి చేయాలని, సమాజంలోని సమస్యల పరిష్కారానికి బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం జాతీయ సమైక్యత, సమగ్రతను కాపాడేందుకు కృషి చేస్తామని పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, జనార్దన్, వాణి సాంబశివరావు, పాలం శ్రీను, పాఠశాల ప్రిన్సిపాల్ మెర్సీ, ఉపాధ్యాయురాలు శోభ తదితరులు పాల్గొన్నారు.



అల్ఫోర్స్" ఇ-టెక్నో పాఠశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన వేడుకలు

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్31(ప్రభాత ఉదయం):

భారతదేశ మొదటి ఉపప్రధానమంత్రి మరియు హోంమంత్రి అయిన స్వాతంత్ర సమరయోధుడు రాజనీతిజ్ఞుడైన సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 151 వ జన్మదినాన్ని పురస్కరించుకొని "అల్ఫోర్స్" ఇ-టెక్నో పాఠశాలలో జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా॥ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అథితిగా విచ్చేసి వల్లభాయ్ పటేల్ గారి చిత్రపటాన్ని పూలతో అలంకరించి జన్మదిన వేడుకలు ప్రారంభించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఉక్కుమనిషిగా పేరుగాంచిన వల్లభాయ్ పటేల్ గారి సేవలు అత్యంత ప్రశంసనీయమన్నారు. వల్లభాయ్ పటేల్ ఎన్నో ఉద్యమాలను విజయవంతంగా నడిపారు. ఆయన చేసిన సేవలకు గాను 1991 లో భారత ప్రభుత్వం అతని మరణానంతరం భారతరత్న తో సత్కరించింది. వల్లభాయ్ పటేల్ గారి జన్మదినాన్ని జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపుకోబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



కూకట్ పల్లిలో భారీగా

గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు

రమ్యా గ్రౌండ్స్ లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో కార్యక్రమం

సామ రామ్మోహన్ రెడ్డి విజయానికి కృషి చేయాలి... బండి రమేష్

కూకట్ పల్లి, అక్టోబర్ 31 (ప్రభాత ఉదయం)

ఉమ్మడి హైదరాబాద్ – రంగారెడ్డి – మహబూబ్ నగర్ జిల్లాల ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల నేపథ్యంలో కూకట్ పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్ బీ కాలనీ రమ్యా గ్రౌండ్స్ లో భారీ ఎత్తున గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి విజయాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.గ్రాడ్యుయేట్లు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఓటు హక్కు కోసం నమోదు చేసుకున్నారు. కాంగ్రెస్ నాయకులు రంగమోహన్, నలినీకాంత్, రవి, కళ్యాణ్, రమణల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ల భాగస్వామ్యం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ముందడుగు అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు ప్రజల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు గోపిశెట్టి రాఘవేందర్, ప్రకాష్ ముదిరాజ్, సుధాకర్ రెడ్డి, తూము మనోజ్ కుమార్, ఇజాజ్, రమణ, అస్లాం, ఫణిందర్, నవాజ్, సల్మాన్ పాషా, లక్ష్మణ్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.



జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా ప్రమాణం చేస్తున్న పోలీసు సిబ్బంది.

సైబరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవం

శేరిలింగంపల్లి : అక్టోబర్ 31,(ప్రభాత ఉదయం)

భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ 151వ జయంతిని పురస్కరించుకుని సైబరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని (రాష్ట్రీయ ఏక్తా దివస్) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. సైబరాబాద్ అడ్మిన్ డిసిపి అన్నపూర్ణ, పోలీసు అధికారులు, సిబ్బందితో జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అడ్మిన్ డిసిపి అన్నపూర్ణ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో దేశ సమగ్రతను కాపాడటంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ చేసిన అమూల్యమైన సేవలను కొనియాడారు. దేశంలోని 562 సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేయడంలో పటేల్ కీలక పాత్ర పోషించారని, తద్వారా ఐక్యమైన, బలమైన భారతదేశ నిర్మాణానికి పునాది వేశారని పేర్కొన్నారు.సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఆదర్శ నాయకత్వం, అంకితభావం, జాతీయ ఐక్యత,సమగ్రత పట్ల ఆయన చూపిన నిబద్ధత తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయని జాయింట్ సీపీ తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది తమ విధుల నిర్వహణలో ఐక్యత, సమగ్రత, దేశ సేవ అనే విలువలకు కట్టుబడి పనిచేయాలని, జాతీయ సమైక్యత సామరస్యాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, సూపరింటెండెంట్లు, మల్లికార్జున్, యజ్దానీ, హనుమా, రమాదేవి, సూపరింటెండెంట్లు, ఎస్టేట్‌ఆఫీసర్ ఆర్ఐ హిమాకర్, అడ్మిన్ ఆర్ఐ రామారావు, వెల్ఫేర్ ఆర్ఐ నాగరాజుతో పాటు ఇతర పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



పోలీస్ శాఖకు విశిష్ట సేవలందించిన

అధికారులకు ఘన వీడ్కోలు!

పదవీ విరమణ చేసిన ఎస్ఐలకు సన్మానం

శేరిలింగంపల్లి : అక్టోబర్ 31, (ప్రభాత ఉదయం)

పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందిన ఇద్దరు పోలీస్ అధికారులకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ప్రజాసేవలో వారు అందించిన సేవలను పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ కొనియాడారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన అధికారుల సేవలు పోలీస్ శాఖకు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమానికి కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన అధికారులు మహమ్మద్ హాజీ మియా, జె. రవీందర్‌లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి సేవలను ప్రశంసించారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. తమ సుదీర్ఘ అనుభవాన్ని సమాజ శ్రేయస్సు కోసం వినియోగించాలని సూచించారు.

పదవీ విరమణ పొందిన అధికారులు వీరే..

బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించిన మహమ్మద్ హాజీ మియా (ఎస్ఐ-1889), రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా పనిచేసిన జె. రవీందర్ (ఏఎస్ఐ-883) పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా వారికి పోలీస్ అధికారులు, సహచర సిబ్బంది అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ (అడ్మిన్) టి. అన్నపూర్ణ, స్పెషల్ బ్రాంచ్ డీసీపీ వై.వి.ఎస్. సుధీంద్ర, కార్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ పి. సంజీవ, జేఏఓ (బడ్జెట్) బి. నర్సింహారావు, ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ హిమాకర్, కో-ఆపరేటివ్ సొసైటీ ఇన్‌చార్జి ఎస్ఐ జి. మల్లేశం, సైబరాబాద్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. శ్రీనివాస్, జి. గోపాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జె. మల్లేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ కె. శ్రీనివాస్, కో-ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ పి. అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఇతర డీసీపీలు, ఏసీపీలు, పోలీస్ అధికారులు, పోలీస్ అసోసియేషన్ సభ్యులు, కో-ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్లు, సిబ్బంది, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు.

డంప్‌యార్డ్ తొలగించకపోతే మళ్లీ ఓట్లు అడగను!

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్31(ప్రభాత ఉదయం):



కరీంనగర్ నగర ప్రజలకు దీర్ఘకాలంగా సమస్యగా మారిన డంప్‌యార్డ్ తొలగింపునకు కేంద్ర మంత్రి బండి సంజయ్ రూ.17 కోట్లు కేటాయించడాన్ని పార్టీల కతీతంగా స్వాగతిస్తున్నట్లు 9వ డివిజన్ కార్పొరేటర్ పడిశెట్టి భూమయ్య తెలిపారు. డంప్‌యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. డంప్‌యార్డ్‌ను తొలగించకపోతే ప్రజల వద్దకు వెళ్లి మళ్లీ ఓట్లు అడగబోనని, ఆ బాధ్యత పూర్తిగా తనదేనని స్పష్టం చేశారు.డంప్‌యార్డ్ సమస్య పరిష్కారానికి రూ.17 కోట్లు కేటాయించినట్లు బీజేపీ పాలకవర్గం ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నానని భూమయ్య పేర్కొన్నారు. అయితే గతంలో కూడా డంప్‌యార్డ్ కోసం రూ.16 కోట్లు కేటాయించారని, ఆ నిధులు ఏమయ్యాయో, ఎలా ఖర్చయ్యాయో ప్రజలకు తెలుసని వ్యాఖ్యానించారు. గతంలో జరిగిన పరిణామాలు పునరావృతం కాకుండా ఈసారి కేటాయించిన నిధులను సమర్థవంతంగా వినియోగించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని సూచించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకు సాగితేనే డంప్‌యార్డ్ సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. స్థానిక ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా డంప్‌యార్డ్ తొలగింపునకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. 9వ డివిజన్ కార్పొరేటర్‌గా ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటానని, డంప్‌యార్డ్ తొలగింపు జరిగేలా కృషి చేస్తానని పడిశెట్టి భూమయ్య స్పష్టం చేశారు.

ఇందిరా చౌక్ పనులపై

విజిలెన్స్ విచారణ జరపాలి

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్31(ప్రభాత ఉదయం):

కరీంనగర్ ఇందిరా చౌక్ అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపాలపై విజిలెన్స్ విచారణ జరిపించాలని కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి మహమ్మద్ అమీర్ డిమాండ్ చేశారు. స్మార్ట్ సిటీ పేరుతో ఇందిరాగాంధీ విగ్రహం పరిసరాల అభివృద్ధికి రూ.1.20 కోట్లు ఖర్చు చేసినట్లు ప్రకటించినప్పటికీ, ప్రస్తుతం రాళ్లు ఊడిపోవడం, ఫౌంటెన్ పనిచేయకపోవడం, విద్యుత్ దీపాలు వెలగకపోవడం పనుల నాణ్యతను ప్రశ్నించేలా ఉన్నాయని విమర్శించారు.గతంలో చేపట్టిన పనులకు సంబంధించిన టెండర్లు, బిల్లులు, ఉపయోగించిన స్టీలు, నిర్మాణ సామగ్రి నాణ్యతపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. నాసిరకం పనులకు బాధ్యులైన కాంట్రాక్టర్లు, నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, విజిలెన్స్ ద్వారా విచారణ చేపట్టి ప్రజాధనం దుర్వినియోగంపై వాస్తవాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు.ఇందిరాగాంధీ వర్ధంతి రోజున కూడా ఇందిరా చౌక్ వద్ద నగరపాలక సంస్థ కనీస ఏర్పాట్లు చేయకపోవడం విచారకరమన్నారు.ఆరేళ్లకు పైగా గడిచినా మాజీ ప్రధాని నెహ్రూ విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయకపోవడం నిర్లక్ష్యమని, వెంటనే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఇందిరాగాంధీ, నెహ్రూ జయంతులు, వర్ధంతులను రాజకీయాలకు అతీతంగా నగరపాలక సంస్థ అధికారికంగా నిర్వహించాలని మహమ్మద్ అమీర్ డిమాండ్ చేశారు.



దీపావళి కానుకగా పేదలకు

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్31(ప్రభాత ఉదయం):

దీపావళి కానుకగా నిరుపేదల కు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తున్నామని రామగుండం శాసన సభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ అన్నారు.గృహనిర్మాణ శాఖ ఆధ్వర్యంలో శనివారం రామగుండం నగర పాలకసంస్థ పరిధిలోని 2 వ డివిజన్ జంఘాల పల్లిలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారులకు ప్రొసీడింగ్స్,ఇంటి తాళం చెవుల ను పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఎలాంటి కనీస వసతులు కల్పించకుండా గత ప్రభుత్వ హయాంలో లోతట్టు ప్రాంతంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి వదిలి స్తే అంతకు రెట్టింపు ఖర్చు చేసి కరెంట్,నీటి సరఫరా,రోడ్లు తదితర మౌళిక వసతులు ఏర్పాటు చేసి నివాస యోగ్యం గా మార్చామని అన్నారు

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608